అందుబాటులో ఉండే కొప్పుల ఈశ్వర్‌ను

గెలిపించుకుందాం

- వలస నాయకుల మాటలు నమ్మవద్దు
- ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఎల్ ఎం సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్‌పర్సన్ కొప్పుల స్నేహలత
- వెల్గటూర్ మండలంలో ప్రచారం
- నియోజకవర్గంలో శ్రేణుల ఇంటింటా..

పెగడపల్లి: నందగిరిలో గ్రామస్థులను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గొల్లపల్లి: అబ్బాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వెల్గటూర్, నవంబర్ 1: ప్రజలందరికీ అందుబాటులో ఉండే నాయకుడు, ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎల్ఎం సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్మన్ కొప్పుల స్నేహలత విజ్ఞప్తి చేశారు. వెల్గటూర్ మండలంలోని రాజక్కపల్లి, జగదేవ్‌పేట, కప్పరావుపేటలో స్నేహలత, తాళ్లకొత్తపేట, చెగ్యాం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వలస నాయకులు వచ్చి లేనిపోని మాటలతో మభ్యపెట్టు ప్రయ త్నం చేస్తారని, వారిని నమ్మవద్దని సూచించారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ, మూడోసారీ కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయాలని, కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరా రు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పత్తిపాక వెంకటేశ్, సర్పంచ్ బోడకుంటి రమేశ్, ద్యావనపల్లి లక్ష్మి-ఎల్లయ్య, రామిళ్ల లావణ్య-సనీల్, దావుల నీల-లక్ష్మణ్, బాలసాని రవి, ఉప సర్పంచ్ మోత్కూరి మంగ-శేఖర్, ధర్మాజీ సతీశ్, బత్తిని భరత్, గ్రామాధ్యక్షుడు ఎర్రోళ్ల సతీశ్, ఏఎంసీ మాజీ చైర్మన్ అల్లంల దేవక్క, మండల యూత్ అధ్యక్షుడు బిడారి తిరుపతి, ఉపాధ్యక్షుడు కోల చరణ్, పార్టీ సీనియర్ నాయకులు రంగు భూమయ్య, దొరిశెట్టి మల్లేశం, బూరగడ్డ సంతోశ్, బొడ్డు సంతోశ్, రంగు రాజయ్య, సంగ రామ య్య, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ధర్మపురి: ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

ధర్మపురి, నవంబర్ 1: పట్టణంలోని 7, 8వ వార్డుల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేశారు. ధర్మపురి మరింత అభివృద్ధి సాధించాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌నే గెలిపించాలని కోరారు. ప్రచారంలో డీసీఎమ్మెస్ చైర్మన్ డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీటీసీ అరుణ, ఎంపీపీ చిట్టిబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కౌన్సిలర్లు వేణు, అశోక్, యూనస్, అనంతుల విజయలక్ష్మి-లక్ష్మణ్, వొడ్నాల ఉమాలక్ష్మి-మల్లేశం, తరాల కార్తీక్, కో ఆప్షన్ సభ్యులు అలీం, వసంత్, నాయకులు సంగి శేఖర్, ఇనగంటి వెంకటేశ్వరరావు, భారతపు మంజుల-గుండయ్య, గడ్డం బాలరాజు, కాశెట్టి విజయ్, హరిబాబు తదితరులున్నారు..

పెగడపల్లి, నవంబర్ 1: నందగిరి, ఐతుపల్లి, నామాపూర్, మ్యాకవెంకయ్యపల్లి గ్రామాల్లో పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో పత్రాలను ప్రజలకు అందజేస్తూ, తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, కొండయ్య, రాకేశ్, లక్ష్మి-మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ చిర్ర రజిత-రమణాకర్, ఆర్బీఎస్ మండలాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గంగాధర్, నాయకులు నారెడ్డి రాజిరెడ్డి, పలుమారు విజయ్‌యాదవ్, గోలి సంజీవరెడ్డి, జెరిపోతుల శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, పెద్ది సంతోష్, శ్రీనివాస్, కో-ఆప్షన్ సభ్యుడు రహీం తదితరులు పాల్గొన్నారు.

వెల్గటూర్: రాజక్కపల్లిలో పత్తి చేను వద్ద మహిళలతో మాట్లాడుతున్న కొప్పుల స్నేహలత

గొల్లపల్లి, నవంబర్ 1: శంకర్రావుపేట, అబ్బాపూర్ గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే, పంటలు సస్యశ్యామలంగా ఉండాలంటే మరోమారు బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని, అందుకు కారు గుర్తుకు ఓటు వేసి ధర్మపురి నియోజకవర్గం నుంచి కొప్పుల ఈశ్వర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించి, కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలని ప్రజలను కోరారు. గడపగడకూ బీఆర్ఎస్ నినాదంలో మ్యానిఫెస్టో పత్రాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జలంధర్, ఎంపీపీ శంకరయ్య, వైస్ ఎంపీపీ సత్తయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మాండ్లు, ప్యాక్స్ అధ్యక్షులు రాజసుమన్‌రావు, మధవరావు, పార్టీ మండలాధ్యక్షుడు రమేశ్, యూత్ అధ్యక్షుడు రవీందర్, కన్వీనర్లు గంగాధర్, రాందర్ రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మి, గంగారెడ్డి, నాయకులు లింగా రెడ్డి, అశోక్ రావు, మహేశ్, జలంధర్, మల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధర్మారం, నవంబర్ 1: ధర్మారం మండలం పైడిచింతలపల్లి, గురుపల్లి గ్రామాల్లో ఎంపీపీ ముత్యాల కరుణ శ్రీ, నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ధర్మపురి నియోజకవర్గ అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ తరపున వారు ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పాక మల్లీశ్వరి-వెంకటేశం, మాజీ సర్పంచ్ బద్దం సంతోష్ రెడ్డి, గ్రామ ఇన్‌చార్జి సర్పంచ్ చొప్పరి స్వరూప-కుమార్, పార్టీ గ్రామాధ్యక్షుడు జంజిరాల చంద్రమొగిళి, రుద్ర కుమార్, వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పెర్కపల్లి గ్రామంలో సర్పంచ్ లక్ష్మి-శంకరయ్య, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు సత్తనవేని సదయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని చేశారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ వైస్ ప్రెసిడెంట్ దొంగల వీరయ్య, ప్రధాన కార్యదర్శి, కేసీఆర్ సేవాదళం మండలాధ్యక్షుడు అచ్చే రాకేశ్, పార్టీ యూత్ ప్రెసిడెంట్, పిట్టల మహేశ్, వైస్ ప్రెసిడెంట్, మామిడి శెట్టి రాకేశ్, మండల యూత్ కో ఆర్డినేషన్ మెంబర్ ఇజ్జగిరి రమేశ్, కార్యకర్తలు శ్రీరాముల శ్రీనివాస్, సుంచు రమేశ్, బండారి కుమార్, ఉగ్గె నరేశ్, అచ్చే సాగర్, అచ్చే కమలాకర్, పిట్టల అరుణ్, సత్తనవేణి మధు, శ్రీరాముల వెంకటరమణాచారి తదితరులు పాల్గొన్నారు.

కటికెనపల్లి గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పక్షాన పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. సర్పంచ్ కారుపాకల రాజయ్య, ఎంపీటీసీ సూర మల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కారు గుర్తుకు ఓటు వేయాలని వారు ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో గ్రామాధ్యక్షుడు మానుపాటి సాయిలు, మండల మహిళా అధ్యక్షురాలు గుజ్జేటి కనకలక్ష్మి, మాజీ సర్పంచ్ పాటకుల బుచ్చిరాములు, ఆవుల సత్యం, జంగిలి రవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్మారం: ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

నాగరాజ్‌ను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

గొల్లపల్లి బీజేపీ పట్టణాధ్యక్షుడు బీఆర్ఎస్‌లో చేరిక

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి కొప్పుల

గొల్లపల్లి, నవంబర్ 1: గొల్లపల్లి పట్టణ బీజేపీ అధ్యక్షుడు చాడ నాగరాజ్ బుధవారం ధర్మపురిలో మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గొల్లపల్లి ప్యాక్స్ అధ్యక్షుడు రాజసుమన్ రావు ఆధ్వర్యంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి మంత్రి అహర్నిశలు కష్టపడున్న తీరుకు ఆకర్షితుడై పార్టీలో చేరినట్లు నాగరాజ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆవుల సత్తయ్య, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జలంధర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగారెడ్డి, ఉప సర్పంచ్ మారం రాజశేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాడ వెంకట రమణ, నాయకులు కనుకుట్ల లింగారెడ్డి, బోనగిరి మల్లారెడ్డి, కట్ట లక్ష్మణ్ రావు, బోనగిరి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

సంకటహర చతుర్థి పూజలు

ధర్మపురి రూరల్, నవంబర్ 1: ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామి అనుబంధంగా ఉన్న శ్రీ రామలింగేశ్వరాలయంలో గల గణపతి మందిరంలో బుధవారం సంకటహర చతుర్థి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. సంకటహర చతుర్థి సందర్భంగా ఉదయం వేళలో పండితులు మంత్రోచ్ఛారణలతో గణపతి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

మహిళా సాధికారతపై విద్యార్థులకు అవగాహన

పెగడపల్లి, నవంబర్ 1: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులకు బుధవారం బేటీ బచావో బేటీ పడావో పథకంలో భాగంగా మహిళా సాధికారతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మహిళా సాధికారత, సఖీ కేంద్రం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్ అశ్విని పాల్గొని మాట్లాడుతూ, సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న హింస, వారికి ప్రభుత్వం కల్పిస్తున్న హక్కులు, అధికారాలు, అన్యాయం జరుగుతున్నప్పుడు తక్షణ న్యాయం కోసం సంప్రదించే హెల్ప్‌లైన్ నంబర్లపై వారికి వివరించారు. బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలు, ఉన్నత చదువుల వల్ల కలిగే ప్రయోజనాలు, పిల్లలకు సేఫ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి విషయాలపై ఆమె అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారి సునీత, సఖీ, జిల్లా మహిళా సాధికారిత సోషల్ వర్కర్లు శారద, గౌతమి, హేమశ్రీ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.లక్షా 75 వేల నగదు పట్టివేత

వెల్గటూర్, నవంబర్ 1: పైడిపల్లి ఎక్స్ రోడ్డు వద్ద ఎస్ఐ కే శ్వేత తమ సిబ్బందితో కలిసి బుధవారం వాహనాలు తనిఖీ చేశారు. ఇద్దరు వ్యక్తుల దగ్గర ఎలాంటి ఆధారాలు, ధ్రువపత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.లక్షా 75 వేలు, రూ. 92 వేల విలువైన ప్లాస్టిక్ డ్రమ్ములు తరలిస్తుండగా పట్టుకొని సీజ్ చేసి జిల్లా ఎన్నికల అధికారికి అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో రైతు మృతి

సారంగాపూర్, నవంబర్ 1: బీర్‌పూర్ మండలంలోని తాళ్లధర్మారం గ్రామంలో బుధవారం విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. మెట్‌పల్లి మండలంలోని కొండ్రికర్ల గ్రామానికి చెందిన ముస్కు గంగారెడ్డి అనే రైతు అత్తగారి ఊరైన తాళ్లధర్మారం గ్రామంలో పది సంవత్సరాల క్రితం వ్యవసాయ భూమి కొనుగోలు చేసి వ్యవసాయం చేస్తున్నాడు. బుధవారం పొలం వద్ద నీళ్లు పెట్టడానికి వెళ్లి మోటర్ ఆన్ చేసి మోటర్ ఇనుప పైపునకు ప్లాస్టిక్ పైపు కడుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో అక్కడిక్కడే మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

గోదావరిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

ధర్మపురి రూరల్, నవంబర్ 1: ఆరెపెల్లి శివారులో గల గోదావరి నదిలో బుధవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం తేలింది. హెడ్‌కానిస్టేబుల్ సలీం తెలిపిన వివరాల ప్రకారం.. ఆరెపెల్లి వద్ద గోదావరి నదిలో ఓ యువకుడి మృతదేహాన్ని కొందరు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడకు చేరుకొని పరిశీలించగా మృతదేహంపై పచ్చరంగు షర్టు, గోధుమ రంగు ప్యాంటు ధరించి దాదాపు 35 నుంచి 40 సంవత్సరాల వయసున్న యువకుడు మృతి చెంది ఉన్నాడని తెలిపారు. పంచనామ నిర్వహించి గ్రామ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహం కుళ్లిపోవడంతో అక్కడే ఖననం చేయించినట్లు తెలిపారు.